


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 04 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 248 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN),



## తెలంగాణలో నీటిపారుదల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి..

లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి.

# గ్లోబల్ సిటీనే లక్ష్యం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ



**హైదరాబాద్, డిసెంబర్3** అక్షరంన్యూస్)

హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం

మిగతా 2వ పేజిలో..

## పెళ్లి పీటలెక్కనున్న పివి సింధు

- 22న స్టార్ బ్యాడ్మింటన్ వివాహం
- హైదరాబాద్‌కు చెందిన వెంకటదత్తసాయితో మనువు
- 22న ఉదయపూర్‌లో పెళ్లి.. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్



**హైదరాబాద్, డిసెంబర్3** అక్షరంన్యూస్)

భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు పెళ్లిపీటలు ఎక్కబోతోంది. త్వరలో పెళ్లి చేసుకోబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా

మిగతా 2వ పేజిలో..

## భారత్,చైనాల మధ్య సంబంధాలు బలోపేతం

- సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు
- లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,డిసెంబర్3** (అక్షరంన్యూస్)

గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు

మిగతా 2వ పేజిలో..

## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



**చండీఘడ్, డిసెంబర్3** అక్షరంన్యూస్)

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది‘ అని పేర్కొన్నారు. ‘చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో

మిగతా 2వ పేజిలో..

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,డిసెంబర్3** అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మిగతా 2వ పేజిలో..

## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్3** అక్షరంన్యూస్)

భవనాలు, లే అవుట్ల అనుమతులకు ’బిల్డ్ నౌ’ పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ’బిల్డ్ నౌ’ పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు

మిగతా 2వ పేజిలో..

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

**మొదటిపేజీ తరువాయి..** ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# భారత్,చైనాల మధ్య సంబంధాలు బలోపేతం

**మొదటిపేజీ తరువాయి..** భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. 'ఏప్రిల్-మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

**మొదటిపేజీ తరువాయి..** మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటీని వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటీని ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటీని ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పేస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# గ్లోబల్ సిటీనే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాద్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్ధమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

# పెళ్లి పీటలెక్కనున్న పివి సింధు

**మొదటిపేజీ తరువాయి..** జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. సింధు పెళ్లి ప్రకటనతో ఆమెకు కాబోయే భర్త గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఆయన ఎవరు, ఏం చదువుకున్నారు..? వంటి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వెంటక దత్త సాయి గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి ఫౌండేషన్ ఆఫ్ లిబరల్ అండ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో డిఎ÷-లొమా పొందారు. 2018లో గ్యాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఫ్లేమ్ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ్, ఫైనాన్స్‌లో బీబీఏ పట్టా అందుకున్నారు. ఇక బెంగళూరులోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డాటా సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కూడా పూర్తి చేశారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అతడికి అనుబంధం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న సమాచారం మేరకు.. జేఎస్‌డబ్ల్యూలో (జిందాల్ సౌత్ వెస్ట్) వెంటక దత్త సాయి తన కెరీర్‌ను మొదలు పెట్టినట్లు తెలిసింది. అక్కడ అతను సమ్మర్ ఇంటర్న్‌గా, ఇన్-హౌస్ కన్‌స్టలెంట్‌గా పనిచేశారు. తన విధుల్లో భాగంగా జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనూ కలిసి పనిచేసినట్లు తెలిసింది.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి..** చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

# హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 3 :**
మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం..

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం..
- అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన.
- పత్తిపాక రిజర్వాయర్‌పై స్పష్టమైన ప్రకటన
- పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలి
- ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 అక్షరం న్యూస్**



గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ పార్టీని ఇతరులతో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అద్భుత విజయాలు సాధించిందని అభివృద్ధిలో సంక్షేమ రంగంలో ముందంజలో ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు చేపని పనులు కూడా చేస చూపిస్తున్నామని, రానున్న నాలుగేళ్లలో మరింత ప్రగతి పథంలో రాష్ట్రాన్ని నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

డిసెంబర్ 4 వ తేది బుధవారం రోజున యువశక్తి యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,మక్కాక్ సింగ్ రాజు ఠాకూర్ పాల్గొన్నారు..ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారమే శ్రీకాంత్ చారికి నివాళి

**శ్రీకాంతచారి ఆశయ సాధనలో ప్రయాణిద్దాం**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 3 అక్షరం న్యూస్**

తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలను పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు మంగళవారం పెద్దపల్లి ఆర్యవైశ్య భవన్ లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా ఐక్య సంగం అధ్యక్షుడు భీముజు సురేందర్ నాయకత్వంలో శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి ఈ వర్ధంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణలో శ్రీకాంతచారి బలిదానం తర్వాతనే ఉద్యమం ఉధృతమై నిప్పు కనికే వలె తెలంగాణ అంతట రగిలిందని అన్నారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవిస్తే తమ జాతి ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆత్మ బలిదానానికి శ్రీకాంత్ చారి ఒడిగట్టాడని తెలిపారు శ్రీకాంతాచారి అమారత్వానికి నిజమైన నివాళి బీసీలు రాజ్యాధికారం వైపు అడుగులు వేసిన రోజే సిద్ధిస్తుందని తెలిపారు 1200 మంది అమరులలో తొలి అమరుడైన శ్రీకాంత్ చారి ఆశయ సాధనలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు పోలీస్ కిష్టయ్య శ్రీకాంతాచారి అమరత్వ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాల ద్వారా రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం సాధించాలని కోరారు

శ్రీకాంత్ చారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ పరంగా చేపట్టాలని జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంగం అధ్యక్షులు భీముజు సురేందర్ కోరారు విశ్వబ్రాహ్మణ వర్గం వారు స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయం సాధించాలని కోరారు తెలంగాణ జిల్లాలో ఏదైనా జిల్లాకు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని బి మోజు సురేందర్ ఆశాభవం వ్యక్తం చేశారు



ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చెల్లోజు కవిత మేడారం రాజ్యలక్ష్మి నూతి లక్ష్మి పెద్దపల్లి పట్టణ సంఘ అధ్యక్షులు నాగుల మల్యాల ప్రసాద్ రామగిరి చంద్రమౌళి లక్కాపురం నరహరి పెద్దపెల్లి మండల అధ్యక్షులు రామోజీ నరసింహ చారి మాణిక్ అంజయ్య బీమోజు రాజేందర్ సంపత్ రవీందర్ సదానందం రంగు రమేష్ కోటయ్య లు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చే అవకాశం కల్పించాలి

**లేదంటే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటాం**
**తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ అక్కెనపెల్లి కరుణాకర్**
**పెద్దపెల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ అక్కెనపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా కన్నవెన శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండా వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులుగా నూనె కుమార్ జిల్లా కార్యదర్శిగా కొండవెన ఒదెలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్లకు కావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తూ సర్పంచుల యొక్క ఉద్యమాన్ని అంచివేస్తూ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఇప్పటికే చాలామంది సర్పంచులు అప్పుల పాలై భూమి జాగాలు అమ్ముకొని భార్య పిల్లల మీద బంగారాన్ని కుదపెట్టుకొని రోడ్ల మీద పడే పరిస్థితి ఏర్పడిందని ప్రతిపక్షంలో పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి సర్పంచ్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆనాడు డిమాండ్ చేస్తూ మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి కాని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచుల యొక్క



పెండింగ్ బిల్లులు పై కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటనలో సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు వెళ్లాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలను నియోజకవర్గంలో తిరుగానీయం అని హెచ్చరించారు ఈకార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ అంజయ్య సలహాదారులు కిందే గంగాధర్ జిల్లా కార్యదర్శి ఉన్నల లక్ష్మణ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆరే మహేందర్ మరియు పెద్దపెల్లి జిల్లాలో ఎరుకాల తిరుపతమ్మ రవి నీలం సరిత శ్రీనివాస్ తాటికొండ శంకర్ కరెంగుల సుధాకర్ కనవేన కొమురయ్య, రొడ్డ మమత శ్రీనివాస్ ఎర్రం సదానందం గాదం స్రవంతి శ్రీనివాస్ సిద్ధ రాజయ్య అలుగువెల్లి స్వరూప వీరారెడ్డి పాల్గొన్నారు

# పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన, శీలం మహేశ్వరి-క్రీ.శే సాయిలు పెద్ద కుమార్తె వివాహం గురువారం రోజున జరగనున్న నేపథ్యంలో వారికి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి-వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు పుస్తె మట్టెలు చీర ను పంపియడం తో బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు. స్థానికుల తో కలిసి పుస్తె మట్టెలను వధువు తల్లికి అందచేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శీలం మహేశ్వరీ తన కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతుందని మా దృష్టికి రాగానే చిట్నీని మాధవి-వెంకటేశ్వర్ రావు లకు తెలియ పరచగానే ఆ నిరుపేద కుటుంబానికి వారి వంతు సహకారంగా నిలవాలని వివాహానికి పుస్తె మట్టెలు వారు అందజేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో మన వంతు సహాయం చేద్దామని పేర్కొన్నారు. మాధవి వెంకటేశ్వర్ రావు దంపతులకు కృతజ్ఞతలు తెలియచేశారు

ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్ అంబేద్కర్ సంఘము అధ్యక్షుడు మంద కిషన్,ఉపాధ్యక్షులు శీలం జీతేందర్, మాజీ సంఘము అధ్యక్షుడు మినుప పెద్ద దేవయ్య,బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా పరిధి పేట వెంకటేష్

శీలం నర్సింలు, మంద నర్సింలు, శీలం సంజీవ్, మంద శ్రీనివాస్, శీలం లోహిత్ పాల్గొన్నారు

# నిరుపేద వృద్దులకు దుప్పట్లు పంపిణి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో 45 మంది నిరుపేదలు వృద్ధులు వికలాంగులు చలి కాలం నేపథ్యంలో వారికి చేద్దర్లు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు ల దృష్టికి మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కొమ్మటి రాజామల్లు వారి దృష్టికి తీసుకోనిపోవడం తో నిరుపేదలకు 45 మందికి బ్లాంకెట్స్ ఇవ్వడం తో వాటిని మంగళవారం స్థానికుల తో కలిసి వృద్ధులకు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంతకుముందు కూడా చిప్పలపల్లి గ్రామానికి పుస్తె మట్టెలు, నిత్యవసర సరుకులు బియ్యం ఆర్థిక సాయం చీరల సహాయం అందించారని,అనిరుపేద కుటుంబ సభ్యులు చిప్పలపల్లి గ్రామం తరపున చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు విద్యాసాగర్ రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడేపు ఎల్లం ప్యాక్స్ డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రం కంచర్ల రాజలింగం గౌడ్ పోతారం సతీష్,కొమ్మటి శ్రీనివాస్,బాల కొమురయ్య, మద్దికుంట పొచయ్య, సుద్దాల హనుమయ్య,పొన్నల లింగం, గాడిచెర్ల నర్సింలు, సుద్దల బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంత్ చారికి ఘనంగా నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ సంఘం

**మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ డిసెంబర్ 3(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వారి 15వ వర్ధంతి వేడుకలు కొత్తగూడ మండల అంబేడ్కర్ సెంటర్ వద్ద విశ్వబ్రాహ్మణ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు తెలంగాణ ఉద్యమ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కంచర్ల సత్యనారాయణ విశ్వబ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు ,

కాగితోజు ఉపేంద్ర చారి జిల్లా ఉపాధ్యక్షులు, నామోజు కృష్ణ చారి జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి కృష్ణ కోశాధికారి కట్లోజు వెంకట నారాయణ చారి కట్లోజు రవి కట్రోజు బిక్షపతి మండల నాయకులు సత్యం ప్రవీణ్ కట్రోజు రవీంద్ర చారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్ వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు నోముల ప్రశాంత్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి ఈసం స్వామి మాజీ సర్పంచ్ జాడి సారంగపాణి ఈకార్యక్రమంలో నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు



# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్**
**ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగాట్రాఫిక్ అడ్వైజరి..**

**పెద్దపల్లి ప్రతిని ధి నవంబర్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి లో గ్రూప్ -4 అభ్యర్థులకు నియామక పత్రాల అందచేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల నేపథ్యంలో 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని ప్రజల సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి పోలీస్ వారి సూచనలు ఇవ్వడం జరుగుతుంది కావున రేపు తేది :04-12-2024 ఉదయం నుండి ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంది ప్రజలందరూ సహకరించగలరని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

10 గంటల నుండి ముఖ్యమంత్రి పర్యటన ముగింపు వరకు ప్రజలు కింద తెలిపిన మరియు ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని పోలీస్ శాఖ సూచించింది.

**ట్రాఫిక్ డైవరషన్ లు**

రామగుండం నుండి కరీంనగర్ వైపు వెళ్ళు అన్ని వాహనాలు ధర్మారం-%శ% రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం-%శ% రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి. మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు 4 వీలర్లు అప్పన్నపేట నుండి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.



కరీంనగర్ నుండి రామగుండం, మంథనివైపు వెళ్ళు భారీ వాహనాలు ముగ్దుంపూర్-%శ% రోడ్ నుండి కరీంనగర్-లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడి వైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారం-%శ% రోడ్ ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్-రామగుండం) కు చేరుకుని రామగుండం, మంథనివైపు వెళ్ళాలి.కరీంనగర్ నుండి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్ లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్-%శ% రోడ్ నుండి నారాయణపూర్, కోదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్ , జూనియర్ కాలేజ్ రోడ్(ఎంబి గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం మరియు మంథని వైపు వెళ్లవచ్చు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్బంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హెచ్చరించారు. చట్టవ్యతిరేక, ప్రజా శాంతి కి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.

# ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐఎన్టియుసి




## అధికారి సంతకం, సింగరేణి ముద్ర లేని ఆథరైజేషన్ లేఖలను ఎలా అనుమతించారు..?

## అక్రమ సభ్యత్వం రికవరీని నిలిపివేయండి వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి : వంగా వెంకట్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.03/ అక్షరం న్యూస్** : ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్థికదోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం శేషగిరిభవన్ లో మంగళవారం వారు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనంనుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజెషన్ లేటర్లలు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకంచేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత, కార్మికుల నుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.యాభై చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం, సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు, అధికారి సంతకం, సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలనీ, రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులూ కె రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల్లో మనోధైర్యం నింపాలి

### మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించిన జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ

### మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలి : అబ్దుల్ బాసిత్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.03/అక్షరం న్యూస్:**
పిల్లలను ప్రేమించని వారు, పెద్దలను గౌరవించని వారు దేవుని పట్ల విశ్వాసం లేని వారని మనందరి ప్రవక్త ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వ సల్లెం అన్నారని జమాతే ఇస్లామి హింద్ రామవరం, రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. డిసెంబర్ 3 తేదీన అంతర్జాతీయ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీనగర్ పంచాయతీ సాయినగర్ బస్తీ లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి వారికి ఆటవస్తువులను , బిస్కెట్లు బహుమతి గా ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల బాగోగులు చూసే వారు, వారి పట్ల ప్రేమ ఆప్యాయత చూపుతూ, వారి అవసరాలను తీర్చే వారంటే అల్లాహ్ కు ఎంతో ఇష్టం అని , అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనం, మన పిల్లలు చాలా అదృష్టవంతులని, అలాంటి వరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే మన చుట్టూ ఉన్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడప్పుడు మన పిల్లలతో ఇలాంటి పాఠశాలను సందర్శించి వారిని మనోధైర్యం కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతో ఓపికగా సేవ చేస్తున్న నిర్వాహకులు గౌతమి ని అభినందించారు. మనసున్న మారాజులు ఈ పాఠశాలకు తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, లాయత్ అలి భక్ష్, జావిద్, రియాజ్, పాఠశాల నిర్వాహకులు గౌతమి, సల్మా , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెస్ చార్జీలను విద్యార్థులకు నిజాయితీగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలి

### ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కి వినతి పత్రం అందించిన : కోట శివశంకర్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.03/ అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ లపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను విద్యార్థులకు నిజాయితీగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కోటా శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అన్ని తరగతుల విద్యార్థులకు మెస్ చార్జీలను, కాస్మోటిక్ పెంచిందని పెంచిన మేస్ కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ వ్యవస్థని రద్దుచేసి, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఈఎస్ఐ, పీఎఫ్ కట్టకుండా చాలా అవినీతి చేస్తున్నారని, వీటన్నిటిపై పూర్తి విచారణ నిర్వహించి అందరికీ న్యాయం చేయాలని కోట శివశంకర్ అన్ని విషయాలపై వివరంగా మాట్లాడుతూ వినతిపత్రాలు అందించడం జరిగింది. ఆయన వెంట బత్తిని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న పార్టీ ఖమ్మం డివిజన్ మహాసభ...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
సిపిఎం పార్టీ నిర్మాణంలో వచ్చిన మార్పులు ఆధారంగా తిరిగి ఖమ్మం జిల్లాలో పార్టీ డివిజన్ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు దిని ప్రకారం ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ ఖమ్మం అసెంబ్లీ డివిజన్ మహాసభ ఈనెల 8 ఆదివారం బోనకల్లు రోడ్ సెయింట్ మేరీస్ స్కూల్ నందు జరగబోతుంది అని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం విజ్ఞాన స్కూల్ లో జరిగిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు.
బిజెపి ప్రభుత్వం మూడోవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం బాగా పెరిగింది అని, రాబోయే కాలంలో ప్రజలపై మరింతగా ఆర్థిక భారాలు వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. రోజూ రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరుగుతున్నాయి అని, దేశంలో మతోన్మాదం కూడా బాగా పెరిగింది అని విమర్శించారు. ప్రపంచ దేశాలు తిరగడానికి మోడీ కి టైం దొరుకుతుంది అని, మణిపూర్ లో మాత్రం ప్రజలను ఓదార్చడానికి టైం లేదు అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న సమస్యలపై ఆందోళన చేయడానికి ఈ మహాసభలో ప్లాన్ చేస్తామని తెలిపారు. నాయకులు తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు పాల్గొంటారు అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేష్ హఠాన్మరణం -గాదె రమేష్ కన్నీటి వీడ్కోలు



**జనగామ జిల్లా/రఘుసాధపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 03:**
రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన జనగామ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాదె రమేష్ (56) మంగళవారం గుండెపోటుతో హఠాన్మరణం చెం దాడు. ఇంతకు ముందు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కంచనపల్లి పీఏసీఎస్ డైరెక్టర్, వైస్ చైర్మన్ గా పని చేశారు. రమేష్ హఠాన్మరణంతో ఖిలాషాపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రమేష్ కు భార్య రజిత, కుమారుడు సృజన్, ఇద్దరు కుమార్తెలు సుప్రియ. శ్రుతి ఉన్నారు. గాదె రమేష్ మృత దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరి శివ. కాంగ్రెస్ జిల్లా ఉ పాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, ఎండి. బాషమియా, అల్లిబిల్లి కృష్ణ, ముప్పిడి శ్రీధర్, మహిపాల్ రెడ్డి, తోటకూరి రమేష్, అంజిరెడ్డి,లోనే శ్రావణ్ కుమార్,లింగాజీ,నీలం యువరాజ్, క్రాంతి కుమార్, తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు

## ఆరు గ్యారంటీ లు అమలు చేసిన తరువాత ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలి -బీజేపీ బాధ నరేష్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ - 03(అక్షరం న్యూస్ )**




ఇచ్చిన 6 గ్యారెంటీలను, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ విజయోత్సలను జరుపుతుందని, వాటిని అమలు చేసిన తరువాత ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని. ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు . రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరం గడుస్తున్న కనీసం గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వని ప్రభుత్వం అని ఏద్దేవా చేశారు.రైతులకు రైతు బంధు ఎక్కడని,ఆసరా పెన్షన్ 4 వేల రూపాయల పెంపు ఎక్కడికి పోయిందని,కళ్యాణ లక్ష్మీ కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడిచ్చారని ప్రశ్ని ంచారు. అలాగే మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎవరికిచ్చారని,మీరిస్తానన్న ఇందిరమ్మ ఇళ్ళు జాడ యాడుందని ఏద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు వెంటనే అమలు చేసిన తర్వాతనే ప్రజా పాలన విజయోత్సవాలు పండగలు నిర్వహించాలని డిమాండ్ చేశారు

## వైరాలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు..

### 'దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ...



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
వైరా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతేగాక దివ్యాంగ బాల బాలికల తల్లి దండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి జైపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు.అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. సమగ్ర శిక్ష అభియాన్, తెలంగాణ ప్రభుత్వం వారు అందించిన వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, పి.ఎస్. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న , ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, శ్రావణి ఐ.ఈ.ఆర్.పి. వల్లంకొండ అజిత, ఫిజియో థెరపిస్ట్ జి. వసంత, ఓ.ఎస్. పద్మావతి, సైదమ్మ యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వృద్ధులకు అన్నదానం..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో రాయల నాగేశ్వరరావు తల్లి స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను ఆదుకోవడంలోనే మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు రాయల నాగేశ్వర రావు కుటుంబ సభ్యులు ఈరోజు అన్నదానం నిర్వహించడం ఓ మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు వై బుచ్చి రామారావు రాయల వాసు రాయల రోజా రాయల శ్రీదేవి ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌కి

### బియ్యం సరుకులు వితరణ....



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ కి విజయవాడ చెందిన దొడ్డ గోపాల్ రావు భారతి దంపతుల కుమారుడు వెంకటేష్ జన్మదిన సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం సరుకులు అందజేసిన గోపాల్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు వెంకటేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కోనా సుబ్బారావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, కొల్ల శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ట్రస్ట్ దేవస్థానం కమిటీ లో మీడియా కన్వీనర్లుగా. అల్లాడ రమేష్.. గోగినపల్లి లింగేశ్వర్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ఉన్న ప్రముఖ దేవస్థానం అయినా స్వామి అయ్యప్ప దేవస్థానం ట్రస్ట్ నూతన కమిటీ ని ప్రకటించారు.దేవస్థానం ట్రస్ట్ సూచన మేరకు ఈ నూతన కమిటీ లోకి పాత్రికేయ మిత్రులను కూడా మీడియా కన్వీనర్లుగా తీసుకోవాలని నిర్ణయించారు. దేవస్థానం ట్రస్ట్ ఆదేశానుసారం అల్లాడ రమేష్ (హెచ్ఎంటీవీ రిపోర్టర్) గోగినపల్లి లింగేశ్వర్ (టిటివి రిపోర్టర్) లను దేవస్థానం కమిటీ లో మీడియా కన్వీనర్లుగా నియమించారు.దేవస్థానం కమిటీలోకి మీడియా కన్వీనర్లుగా నియమించినందుకు పాత్రికేయులు మిత్రులు దేవస్థానం కమిటీకి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 03:**
అయిల్ ఫామ్ సాగుతో అధిక లాబాలు చేకూరుతాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అయిల్ ఫామ్ సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అయిల్ ఫామ్ సాగు చేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని, దీంతో ఆర్థికంగా అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుం దని రైతులకు వివరించారు. ప్రస్తుతం అయిల్ ఫామ్ టన్నుకు రూ.21 వేల ధర పలుకుతందని తెలిపారు. కార్యక్రమంలో శంకర్, కళ్యాణి, కల్పన, సుస్మిత, స్వాతి, వినోద్,సౌజన్య, సుకన్యఫీల్డ్ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

### ఊకె పద్మ ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ )జిల్లా ప్రధాన కార్యదర్శి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ప్రేమున్మాద వరకట్నపు దాడులు మహిళలపై అత్యాచారాలు సంబంధించిన విషయాలపై గంగారం మండల కేంద్రంలో మహిళలతో మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడుతూ సమాజంలో రోజుకు ఏదో ఒక మూలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో మహిళలకు కనీస రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు మహిళలకు చట్టబద్ధంగా అనేక హక్కులు ఉన్నప్పటికీ వాటిని అమలు పరచడంలో చోద్యం చేస్తున్నారని నిర్భయ గృహహింస పోస్కో చట్టాలను అమలుపరచడంలో మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు ప్రగతిశీల పోరాటాల ద్వారానే మహిళలకు న్యాయం జరుగుతుందని ప్రగతిశీల మహిళా సంఘం నిర్వహించే పటాలలో మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారుఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో ఈరోజు గంగారం టౌన్ నూతన కార్యవర్గాన్ని 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి (మాజీ) ఎంపిటీసీ వజ్జ సమ్మక్క చింత రమ సుభద్ర నర్సక్క జయసుధ సమ్మక్క, రాధిక, రమ కరుణ రజిత బుచ్చమ్మ, శ్యామల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నాగపల్లిలో దొంగతనం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం నాగ పల్లి గ్రామంలో వావిలాల రాజేందర్ గృహంలో మంగళవారం దొంగతనం జరిగింది. మణుగూరు లో ఈపీ ఆపరేటర్ గా చేస్తున్న రాజేందర్ సతీమణి సాధన, ఆయన తల్లి సమ్మక్క గత మూడు రోజుల క్రితం గోదావరిఖని లోని తల్లి గారి ఇంటికి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో దొంగలు తాళాలు పగలగొట్టి ఇంటిలోకి చొరబడి ఒక తులం బంగారం, సుమారు రూ:20,000/- విలువచేసే వెండి ఆభరణాలు,రూ.30 వేల నగదును దొంగలించారు. బాధితులు రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## రామగిరి లో దివ్యాంగుల దినోత్సవం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించగలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ అల్వా ఎడిసన్, హెలేన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధరకాల సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యమంలో రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి,గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత,ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందుతున్న సేవలను గురించి ఆరా.

### -పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 3.**

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో విద్యార్థులకు అందుతున్న వసతులపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆరా తీశారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావును జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలు, చదువు, వసతుల వివరాల పిల్లలను అడిగి తెలుసుకున్నారు,వసతి గృహం లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్, వంటగది, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు.వారి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి మహబూబాబాద్ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ సి ఓ లు, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లు తదితరులు ఉన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 3.**




వీఆర్ఏ వారసులకు తక్షణమే ప్రభుత్వం ఉద్యోగ కల్పించాలని వీఆర్ఏ వారసుల అధ్యక్షులు తప్పెట్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నీరుటి యాకయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం సమీపంలో వీఆర్ఏ వారసులు ప్లే కార్ల భూమి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెం.81 ప్రకారం 61 సం వయస్సు పైబడిన విఆర్వల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని,2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఎ జేఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది. ఆ జీఓలో ఉన్న మిగతా 3,797 మంది విఆరి వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది.జీఓ నెం.81, 85 ప్రకారం విఆరి వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 16 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నాము. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా విఆర్ఏ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 280 మందికి పైగా విఆర్ఎలు మృతి చెందినట్లు తెలిపారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యన భార్య పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారం కొచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ అధికారులను కలిసి వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన కోరికలను పరిగెళ్ళలోకి తీసుకొని పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వారసుల కార్యదర్శి ఎదరబోయిన మహేష్ కుమార్, కోశాధికారి ఉప్పలయ్య, శ్రీ కల వసంత ఎండి గౌస్ కందుల వెంకటేష్ తుల శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన స్ కె .గౌస్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం అందజేసిన లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు,రామగిరి మండల బిసి సెల్ అధ్యక్షులు బండారి సదానందం,గ్రామ శాఖ అధ్యక్షులు తొగరి చంద్రయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ తొొట్ల మధునయ్య,మాజీ వార్డ్ మెంబర్ పొట్ల శ్రీనివాస్, కాంగ్రెసు పార్టీ సినియర్ నాయకులు గొర్రె నరేష్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డురి శ్రీకాంత్, గొరవేన రాములు యాదవ్, అడ్డూరి ప్రవీణ్ ,తాండ్ర ప్రవీణ్, రామిళ్ల రాజేందర్,పులి సాయి,గాజు రఘుపతి, ఈర్ల పవన్,అక్కపాక రమేష్ మరియు కాంగ్రెసు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించాలి

### దివ్యాంగులకు పబ్లిక్ ప్రదేశాలలో మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు : లక్కినేని దివ్యాంగులు అన్ని రంగాలలో ముందున్నారు టివి.పి.ఎస్ అధ్యక్షుడు : సతీష్ గుండపనేని




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.03/ అక్షరం న్యూస్:**

దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించి ప్రతి ఒక్కరు హృదయాలలో స్థానం పొందేలా ఉండాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం రామ టాకీస్ రోడ్ లోని హైటెక్ కంప్యూటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.... దివ్యాంగుల హక్కుల చట్టం 2016 లో ఏర్పాటు చేశారని, చట్టం ప్రకారం వారికి సమాన అవకాశాలు, నిర్భయమైన జీవనం ,విద్యా, ఉపాధి హక్కు, ప్రధాన ఉద్యోగాలలో నాలుగు శాతం , పబ్లిక్ ప్రదేశాలలో మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉంచడం చేయాలన్నారు. షాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి అర్హులైన దివ్యాంగులందరికీ ఇందిరమ్మ ఇల్లు, 4శాతం వాటా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు సతీష్ గుండపనేని మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందున్నారని ,వారు సామాజిక బాధ్యతలుగా సమాజ సేవ కూడా చేస్తున్నారని తెలిపారు .కార్యదర్శి మేడి ప్రవీణ్ మాట్లాడుతూ దివ్యాంగులకు చట్టప్రకారం రావాల్సిన వాటాలను వారికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ,ఇటువంటి రోజు జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, మేకల దేవేందర్, శైలజ, బిందు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీ జోన్-I- ఐజి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి






**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 అక్షరం న్యూస్బీ**

ఏ. రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీ జోన్-I ఐజి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి సభా ప్రాంగణాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా, ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, ఇతర ఏర్పాట్లు పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజల ఎలాంటి ఇబ్బంది లు కలగా కుండా, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్,రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ ఐపిఎస్., మెదక్ ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్., మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., కొమరం భీమ్ అసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, ఏసిపిలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి 82 కోట్ల నిధులు మంజూరు

### బైపాస్ నిర్మాణానికి జీవో జారీ



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TR&B Department – Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District Administrative Sanction -Accorded – Orders – Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (R.II) DEPARTMENT

G.O.Rt.No. 912 — Dated 03-12-2024.
Read the following

1. From the Chief Engineer (R&B) SR&CRN, Hyderabad. Lr.No.1555/DCE-R/EE-R/DEE-3/AEE/2024 dt:05-03-2024, 20.06.2024 & 13-09-2024
2. G.O.Ms.No.110, MA&UD (ENGG)Dept., dated 23.08.2024

ORDER:

In the circumstances reported by the Chief Engineer(R&B), State Roads & CRN, Hyderabad in the reference read above, Government, after careful examination, hereby accord administrative sanction for an amount of Rs.82.00 crores (Rs. Eighty Two crores only) for the work "Formation of 4 Lane Bypass Road to Peddapally District HQ from Peddakalva village to Appannapet village from Km 0/0 to 12/100 along with central lighting connecting in between HKR from Km 192/0 to 203/0) along the HMWSSB pipe line in Peddapally District", under MDR Plan under Head of Account: 5054-04-337-22-07-530-531, duly allotting additional grant for the financial year 2024-25, subject to inviting tenders, after obtaining encumbrance free land.

The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad, shall take further action in the matter accordingly.

This order issues with the concurrence of Finance (EBS-X) Department vide their U.O.No.2607459/281/A1/EBS.X/2024, dt: 16.07.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Chief Engineer (R&B), State Roads & CRN, Hyderabad.
Copy to
The Director of Works & Accounts, Telangana, Hyderabad.
The PS to Secretary to Hon'ble CM.
The P.S to Minister for R&B.
The PS to Special Chief Secretary to Govt., TR&B Department
The Finance (EBS-X) Department.
SF/SC.

//FORWARDED: BY ORDER//

SECTION OFFICER

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక సహకారంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రత్యేక చొరవతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి ప్రాంతానికి బైపాస్ రోడ్డు జీవో నంబర్ 912 తో 82 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంగళవారం రోజున మంజూరు చేసింది ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో పెద్దపల్లి ప్రాంతానికి ట్రాఫిక్ సమస్య తీరనుందని సోమవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అలాగే నేడు బైపాస్ రోడ్డు మంజూరు కావడం శు భసూచకంగా పెద్దపల్లి ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

# గోపా అధ్యక్షుడిగా పుల్ల రవిగౌడ్





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 03 :** గౌడ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రఘునాథపల్లి మండల అధ్యక్షుడిగా ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పుల్ల రవిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి గైని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డమీది కిరణ్ గౌడ్, శంకరి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్కపురం శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులు కుర్ర సురేందర్ గౌడ్, మాచర్ల శ్రీనివాస్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గోపాతో మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు

## కొమ్మన అరుణను పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు...



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)** ఇటీవల మరణించిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మన వెంకట దుర్గా ప్రసాద్ (కొమ్మన చిన్న బాబు) సతీమణి ఐద్వా సీనియర్ నాయకురాలు కొమ్మన అరుణను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. మంగళవారం వైరాలోని వారి ఇంటికి వచ్చిన నున్నా నాగేశ్వరరావు కొమ్మన చిన్న బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భార్య కొమ్మన అరుణ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొమ్మన చిన్న బాబు మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మెరుగు సత్యనారాయణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, రూరల్ మండల కమిటీ సభ్యులు తూము సుధాకర్, అమరనేని కృష్ణ, దేశభక్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులందరూ ఒకే కుటుంబ సభ్యులు ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్...

### ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకే వనభోజనాల కార్యక్రమం...
### ఎండి సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబానికి చెందిన వారిని వారందరి ఐక్యత కోసమే కార్తీక మాస వనభోజన మహోత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం డిపో ఆవరణంలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేసే వారు రాత్రి, పగలు, ఎండ వాన చలి భేదం లేకుండా అహర్నిశలు పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులందరను కార్తీకమాస వనభోజన మహోత్సవాల పేరుతో ఒకచోటకు చేర్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసి ఒకే దగ్గర కూర్చొని సంతోషంగా మాట్లాడుకుంటూ ఆతిథ్యం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకు వనభోజనాల కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించిన సందర్భంగా గెలిచిన వారికి ఆర్‌ఎం చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా సంస్థలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి కూడా బహుమతులను అందజేశారు. వనభోజన కార్యక్రమంలో కొమ్ము వినోదరావు "నీ సుఖమే నే కోరుకున్నా.." అని పాడిన పాట ఉద్యోగులను ఎంతో ఉత్సాహపరిచింది. ఆర్టీసీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులతో వనభోజన కార్యక్రమాల ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన ఎండి సజ్జనార్ ఆర్టీసీ ఉద్యోగ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్, డిపో మేనేజర్ దినేష్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, పర్సనల్ ఆఫీసర్ జివిస్ నారాయణ, అసిస్టెంట్ మేనేజర్ రామయ్య, డాక్టర్ సాయి సుష్మ, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి మేరుగు రవీంద్రనాథ్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఎండి రంజాన్, సుధాకర్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ ఉష, కంట్రోలర్ మాధవరావు, ఆర్టీసీ సిబ్బంది కొమ్ము వినోదరావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి...

### కార్పొరేట్, ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి..
### ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి..పి వై ఎల్ పి ఓ డబ్ల్యు డిమాండ్..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన వైద్యం పూర్తిస్థాయిలో అంతక పోవడంతో పేదలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ చిన్న రోగాన్ని పెద్దగా చూపుతూ పేదల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం నగరంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను సర్వే చేసి అనంతరం డాక్టర్స్ తో మాట్లాడారుఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లలో దోపిడీ ఎక్కువైంది ఎవరైనా అనారోగ్యంతో హాస్పిటల్ లో అడుగుపెడితే చాలు వివిధ రకాల టెస్టులు రాసి అందినకాడికి దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరికొన్ని ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు కొందరు ఆర్‌ఎంపీలు, పిఆర్‌ఓలను ఏజెంట్లుగా మార్చుకుని పేషెంట్లను రప్పించుకుంటున్నారని వారన్నారుపేషంట్ల సమస్య, బిల్లును బట్టి కమీషన్ అందజేస్తున్నాయి. చిన్నా పెద్ద, ముసలి, ముతక ఇలా ఎవరినీ వదిలిపెట్టడం లేదు వైద్య పరీక్షల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలానే అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రైవేట్ హాస్పటల్ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ, పి వై ఎల్ నాయకులు తోట రమేష్, శివ పాల్గొన్నారు.

# మహిళా సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

## వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా...

### పెండింగులో ఉన్న వితంతువు పెన్షన్లు వెంటనే ఇవ్వాలి.... మాజీ ఎంపీపీ బొంతు సమత




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)** మహిళా సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న వితంతువు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాలో మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాకముందు నుంచి పెండింగ్ లో ఉన్న ఆన్లైన్లో అయ్యి ఇంతవరకు రాలేదని భర్తను కోల్పోయి కుటుంబాలు పోషించుకోలేక మహిళల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మహిళా సంఘం నాయకురాలు మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుంచి భర్తలు చనిపోయిన వితంతు మహిళలు ఆసరా పెన్షన్లు మంజూరు కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మున్సిపాలిటీ ఆఫీసులో ఆన్లైన్ రికార్డ్ చేసిన ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ జాబితాలో పేర్లు మిస్ అయి నేటికీ ఆసరా పెన్షన్లు రావడం లేదు వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ఇబ్బందుల్లో ఉన్న వితంతు మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు మచ్చ మణి మహిళా సంఘం పట్టణ కార్యదర్శి తోటకిష్ట వేణి కమిటీ సభ్యులు కాంసాని మల్లికాంబ బత్తుల ప్రమీల భూక్య విజయ చింతనీపు సులోచన తాటి కృష్ణ కుమారి సేవ కళావతి ప్రియాంక మాడపాటిసుజాత సుభద్ర బిబి వెంకటరమణ ప్రసన్న లక్ష్మి తులసి అమీరు నిషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలులో మున్సిపాలిటీ అభివృద్ధిలో విశేష కృషి చేసిన కార్మికులు సిబ్బందిని ఘనంగా సన్మానం...




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)** ఖమ్మం జిల్లా వైరా మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ జైపాల్ కమిషనర్ వేణు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి, కార్మికులు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో విశేష కృషి చేసిన కార్మికులు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్,కమిషనర్ వేణు,ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ మాదినేని సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మీ అశోక్, వైరా మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 8న మానుకోట మార్కెట్ ఛైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ ప్రమాణ స్వీకారం...!



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 3.** ఈ నెల 8వ మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం చెయ్యనున్నట్లు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.పంచాయతి శాఖ మంత్రి సీతక్క.వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.మహబుబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు హాజరు అవుతారని కావున మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్పార్టీనాయకులు.కురవి.డోర్నకల్.సీరోలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.. గ్రామ పార్టీ నాయకులు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టండి..మంత్రి తుమ్మల ఆదేశం



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 ( అక్షరంన్యూస్)** కొనిజర్ల మండలంలోని అంజనపురం లో నిర్మించే పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే చేపట్టాలని గోద్రెజ్ ఆయిల్ ఫెడ్ అధికారులును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో గోద్రెజ్ కంపెనీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు అధికమవుతుందని ప్రైవేట్ రంగంలో కూడా పామాయిల్ పర్సనల్ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తెలరాణలో 10 లక్షలు ఎకరాల్లో ఆయిల్ పంప్ సాంగ్స్ చేయ బోతున్నామని తెలిపారు అంజనాపురంలో పామాయిల్ పరిశ్రమ సీడ్ గార్డెన్ పనులు తరగతి పూర్తి చేయాలని కోరారు పరిశ్రమ మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ ఆయిల్ పేట అధికారులు సౌగత్ అయోగ్ చావా వెంకటేశ్వరరావు, పామాయిల్ రైతు నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, తాతా రఘునాథ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, బీపీ బాలన్స్, సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి యువ వికాస సభను విజయవంతం చేయాలి

### - యువజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 3 అక్షరం న్యూస్ :** ఈరోజు పెద్దపల్లి జిల్లాలో జరిగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ యువ వికాసం బహిరంగ సభను విజయవంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ అన్నారు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు 10 ఏళ్ళ కాలంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలో వేగంగా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు ఈ బహిరంగ సభలో 9వేల మందికి ఉద్యోగం నియామక పత్రాలను సీఎం అందజేస్తారని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని సన్నరక ధాన్యానికి 500 బోనస్ ఇస్తుందని తెలియజేశారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ పథకాలు

## అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది... -బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు విమర్శించారు.వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు జిల్లా నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా నాయకులు పాల్గొన్నారు. వినోద రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్యారంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న పేదలకు ఎలాంటి పథకాలు అందలేదని అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేస్తాం రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి.. ప్రధాని మోడీ విశ్వకర్మ యోజన పథకం కింద నిరుపే దలకు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అంది స్తుందని తెలిపారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకలు ఆసుపత్రికి శంకుస్థాపన చేసి నెలలు గడు స్తున్న నేటికీ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్లను సిబ్బందిని ఏర్పా టు చేసి వారికి సరైన వస్తువులు కల్పించలేదని విమ ర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అబద్ధాల స్కీము చార్జిషీట్ బ్రోచర్ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి బండారు నరేష్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరి కార్తీక, వైరా మండల ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ, మండల అధ్యక్షులు తిప్పటి మల్లిఖార్జున్, మేకల్ మల్లేష్, రామారావు, నాగేందర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
కల్లూరు :మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామమునకు చెందిన మొలుగుమాటి సత్యం రెండు కిడ్నీలు పాడై అనారోగ్యముతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఇటీవల గత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయబడుతుందని నెలకు మందులకు 5 వేలు ఖర్చువుతుందని తెలపడంతో తమవంతుగా ఒక నెలకు మందులకు సరిపడు ఖర్చులకు గాను ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి నలగట్ల గురవయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్, కొప్పుల గౌతం బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది - మాజీ ఎంపీ నామ..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**



తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 3న తన ప్రాణాలను అర్పించిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, నాడు కేసీఆర్ అరెస్టుకు నిరసనగా నవంబర్ 29న ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శ్రీకాంతాచారి ఐదు రోజుల పాటు గాయాలతో పోరాడి, చివరకు డిసెంబర్ 3, 2009న 'జై తెలంగాణ' నినాదంతో తుదిశ్వాస విడిచారు" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ఆత్మార్పణం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని, తెలంగాణ ఉద్యమ విజయానికి ఆయన త్యాగం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మనమంతా అమరవీరుల త్యాగాలను సర్మించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని నామ తెలిపారు.

# ఘనంగా పార్లమెంట్ కో కన్వీనర్ చక్ర ధర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )**
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్ర ధర్ రెడ్డి జన్మదిన వేడుకలు.కాంగ్రెస్ నాయకులు. అభిమానులు. కార్యకర్తలు ముస్తాబాద్ మండలం లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని శ్రీ హరిహర పుత్ర దేవాలయంలో పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్ర ధర్ రెడ్డి జ న్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. చక్రధర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకున్నారు. భవిష్యత్ లో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు గూడెం గ్రామం లో కేక్ కట్ చేశారు. మండల కేంద్రం లో అంబేద్కర్ నగర్ ప్రభుత్వం పాఠశాల లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారుమండలంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చిన ఆదుకునే చక్రధర్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా పండగ రోజుగా మారింది. ప్రతి ఒక్కరూ చక్ర ధర్ రెడ్డికి ఆశీర్వాదాలు అభినందనలు శుభాకాంక్షల తో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు . తన పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు. అభిమానులు. పాల్గొన్నారు

# జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థికి ద్వితీయ బహుమతి



**చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 03 (అక్షరం న్యూస్ )**
జిల్లా స్థాయి 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మూడు రోజులు జరిగినాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఏ శ్రవణ్ కుమార్ ప్రదర్శించిన మోడల్ కు ద్వితీయ బహుమతి సాధించాడు.పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు టి. వీరేందర్ పర్యవేక్షణలో ఏ.శ్రావణ్ కుమార్ అనే విద్యార్థి సోలార్ పవర్ ను వినియోగించి వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలలో బ్యాటరీ రీప్లేసింగ్ కు సంబంధించిన మోడల్ ను తయారు చేశాడు. విద్యార్థి ప్రదర్శించిన మోడల్ కు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి శ్రావణ్ కుమార్ ను, గైడ్ టీచర్ వీరెందర్ ని అభినందించినారు.

# దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాకపోతే....

## ఎమ్మెల్యే కాంపు కార్యాలయం రైతులను కదిలించి ముట్టడి చేస్తాం .. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
వైరా మండలం లో ఇరవై వేల ఎకరాల్లో వరి పంట సాగు అయితే దాని లో తొమ్మిది వేల ఎకరాల్లో దొడ్డు రకాల అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా మండలం లో ఏర్పాటు చేసిన 21 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు మాత్రమే దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కి అవకాశం ఉందని దీన్ని వల దొడ్డు రకాల ధాన్యం రైతులు అతి తక్కువ ధరకు అమ్ముకునే స్థితికి వచ్చింది అని దొడ్డు రకాల కొనుగోలు కేంద్రాలు పెంచాలని గత ఇరవై రోజుల క్రితం రైతులు వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్ దృష్టి కి తీసుకువచ్చిన వ్యవసాయ శాఖ స్పందించలేదు అని కొనుగోలు కేంద్రాలు పెంచాకపోతే వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రైతులను కదిలించి ముట్టడి చేస్తాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు లోపు కూడా పూర్తిస్థాయిలో కాలేదు అన్నారు, రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో సర్వే నిర్వహించి రైతులు నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించారు రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మండల ధ్యక్షులు మేడా శరబంధి, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, ఎస్ కె జానిమీయా, సంక్రాంతి నర్సయ్య, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ,వడ్లమూడి మధు, ఎస్ కె మజీద్, బి రెహెన తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు వాలీబాల్ కిట్లు అందజేసిన బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు....



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, డిసెంబర్03(అక్షరంన్యూస్):**
యువకులకు వాలీబాల్ కిట్లు అందజేసిన ఇ .బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు పినపాక మండలంలోని విప్పల గుంపు గ్రామం లోని యువకులకు మంగళవారం ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజకుమార్ లు వాలి బాల్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు. ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం ఎస్సై రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 29న అఖండ భజన భక్తి గీతాల

## గానామృతం సుదీర్ఘగానలహరి కార్యక్రమానికి...

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆహ్వానం.



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా శ్రీ అవధూవతేంద్ర మణికంఠ భజన బృందం కార్యక్ర మాల నిర్వహణ అధ్యక్షులు ప్రముఖ భక్తి గీతాలు గాయకులు శ్రీనాగసాయి , పేరం నవీన్ డిసెంబర్ 29న ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అఖండ భజన భక్తి గీతాలు మరియు జనవరి 5 జయహెూ జానపదం అను ఇంటర్నేషనల్ కార్యక్రమాలను ఉదయం నుండి సాయంత్రం వరకు 12 గంటల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . సుదీర్ఘంగా12 గంటల పాటుసాగే ఈ కార్యక్రమంలో తెలుగు , జీనియస్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇలా మూడు ఇంటర్నేషనల్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోదరావు బిజెపి పార్టీ ఆఫీసు నందు మర్యాదపూర్వ కలిసి ఆహ్వానించారు. తాండ్ర వినోద రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఖ్యాతి ప్రపంచానికి తెలియజేసే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు . గాయకులు నాగసాయి , నవీన్ లను అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## -మంగలపల్లి లోసీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

## -చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 03 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన యముండ్ల రవి (44000రూపాయలు ), ఓరుగల పోచయ్య (32000 రూపాయలు ) లసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ తిరుపతిరెడ్డి గుర్రం రమేష్,వెల్మ ఏవన్ రెడ్డి,వెల్మ బాలకృష్ణ రెడ్డి,నిజానపురం చందు ,కళ్యాణపు శ్రీనివాస్, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు..

# డస్ట్ బిన్ మధ్యనే దివ్యాంగులకు భోజనాలు.

## -దివ్యాంగులను పట్టించుకోని అధికారులు.

## - పేరుకు మాత్రమే గొప్పలు ఆచరణలో అమలు లేదు.







**మహబూబాబాద్ బ్యూరో అక్షరం డిసెంబర్ 3.**
దివ్యాంగులకు డస్ట్ బిల్ల మధ్య భోజనాలు వడ్డించడం విచారింప దగ్గ విషయం. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజునే ఈ దుస్థితి జరగడం విచారింపదగ్గ విషయం. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో దివ్యాంగులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో 24 వేల 614 మంది దివ్యాంగులు ఉండగా, మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి సుమారు 300 మంది దివ్యాంగులు పాల్గొన్నట్లు విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్బురి వినోద్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో దివ్యాంగులకు భోజనం స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దివ్యాంగులకు వడ్డించే భోజనం ఇలాంటి వసతులు కల్పించకుండా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలోనే డస్ట్ బిన్ మధ్య భోజనాలు వడ్డించారు. మానసిక వికలాంగులు, కంటి చూపు లేని వారు, అంగవైకల్లు, తదితరులు ఇలాంటి వసతులు లేక ఇబ్బందులు పడుతూ ఆరు బయటనే నేల మీద కూర్చుని భోజనాలు చేసామని తెలిపారు. తమ పట్ల అధికారులు పట్టించకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డించిన ఆహారాన్ని దివ్యాంగులు భుజించడానికి వసతు లేక, త్రాగడానికి మంచి నీళ్లు లేక నాన్న ఇబ్బందులు పడవలసిన దుస్థితి నెలకొంది. దీనిపై విహెచ్పిఎస్ నాయకులు వినోద్ రెడ్డి చెలుగొాల వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, జెర్రిపోతుల నారాయణ, ములుగురి కుమార్, బుడిగే శ్రీరాములు తదితర దివ్యాంగులు నల్ల బ్యాడ్జిలు ధరించి తమ నిరసన తెలియజేశారు. తమ పట్ల అధికారులు ఇంత వివక్ష చూపడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎక్కడో కాదు జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయంలో ఈ దుస్థితి నెలకొనడం సిగ్గుచేటు అన్నారు. బాపట్ల ఇదేనా వారు చూపుతున్న ప్రేమ అని విచారం వ్యక్తంచేశారు.

## మహిళ క్యాంటీన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ "ఆది"



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 3 (అక్షరం న్యూస్): వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మహిళా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ తో పాటు గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజ్, ఎల్లే లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబర్ 03 : రఘునాథపల్లి మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగల ముఠాలో ఒక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. మంగళవారం ఆయన కేసు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు గత నెల 18న రాత్రి 10 గంటల వరకు పార్టీ నాయకులతో ఇంట్లోనే గడిపి ఇంటికి తాళం వేసి హన్మకొండకు వెళ్లారు. మహబూబ్ నగర్ చెందిన విరగదిండ్ల పవన్ కుమార్ ఓ కేసులో రెండేళ్ల క్రితం జైలు జీవితం గడుపుతుండగా అక్కడి జైలులోనే ఉన్న పలు జిల్లాలకు చెందిన షేక్ బాబావాలి, తయాబ్, పులి నరేష్, లింగస్వామిలతో స్నేహం పెంచుకున్నాడు. జైలు నుంచి బయటకు వచ్చాక సులభంగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. కొన్నాళ తర్వాత జైలు నుంచి బయటకు వచ్చి దొంగతనాలుచేస్తున్నారు,గత నెల 18న అర్ధరాత్రి వారు ఓ అద్దె కారు, ద్విచక్రవాహనంలో రఘునాథపల్లిలో సంచరిస్తుండగా రాంబాబు ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గుర్తించారు. ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో దూరి 40 వేల విలువైన సోని టీవీ, రిస్ట్ వాచ్, ఎత్తు కెళ్లారు. మంగళవారం పవనకుమార్ దొంగలించిన టీవీని హైదరాబాద్ లో అమ్ముతుండగా పట్టుకొని అరెస్ట్ చేశామని, మరో నలుగురు నిందితులు పరారిలో ఉన్నారని ఎస్సైనరేష్ తెలిపారు.

## మహిళ శక్తి క్యాంటీన్‌ను అడ్డుకోవడం హేయం





– కార్పొరేటర్ సాగర్ గౌడ్

కొంతమంది అభ్యంతరం తెలిపినందుకే క్యాంటీన్ కి బదులు కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తాం : కమిషనర్ శరత్చంద్ర ప్రజాపాలన కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారు. : కార్పొరేటర్ సాగర్ గౌడ్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 03 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ స్కూల్ పక్కన ప్రభుత్వ స్థలంలో ఇందిర మహిళ శక్తి క్యాంటిన్ భూమి పూజను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడాన్ని కార్పొరేటర్ సాగర్ గౌడ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో కమ్యూనిటీ హాల్ ఓపెన్ జిమ్ ప్రజలకు ఉపయోగపడే విధంగా స్థలాన్ని కేటాయించాలని గతంలో గతంలో అధికారులకు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ భూమి పూజను అడ్డుకోవడమే కాకుండా కమిషనర్ తో వాగ్వాదం చేశారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఓ స్కూల్ కి పార్కింగ్ లేదని, ఆ స్కూల్ కి చెందిన బస్సులను అక్కడ ఉంచేందుకు భూమి పూజను అడ్డుకున్నారని పేర్కొన్నారు. ప్రజలకు చెందాల్సిన భూమిని ప్రజలకు చెందకుండా చేస్తున్నారు. వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన ఈ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ నుంచి

గతంలో రూ.5 లక్షలు కేటాయించడం జరిగిందని, ఆ ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ కోసం వెళ్లిన వారిని గతంలో అడ్డుకున్నారని తెలిపారు. సర్వే 50 లో సుమారు 1500 నుండి 2000 గజాలు స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ గ్రూప్ సభ్యులకు ఉపాధి కల్పించే విధంగా ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్ కాంగ్రెస్ పెద్ద నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటని, కబ్జా చేసే ప్రయత్నం మానుకోవాలని ప్రజలకు చెందిన స్థలాన్ని ప్రజలకు విడిచిపెట్టాలని కోరారు.

### కౌన్సిల్‌లో చర్చిస్తాం : కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 50 లో ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళ శక్తి క్యాంటీన్ శంకుస్థాపన కొంతమంది నాయకులు స్థానికులు అడ్డుకోవడం జరిగిందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. అయితే అక్కడ క్యాంటీన్ కు బదులు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తే ఫంక్షన్లు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని అక్కడున్న వారు తమ దృష్టికి తీసుకురావడంతో కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

## ఉపాధ్యాయులను కలిసిన బీజేపీ నేతలు



పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియకు మార్గనిర్దేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్య రాణి కలసి మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రముఖ విద్యాసంస్థలను సందర్శించి,ఉపాధ్యాయులను పట్టభద్రుల ఎన్నికలకి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు..రామగుండం కార్పొరేషన్ పరిధిలోని లిస్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,శ్రీరామ విద్యానికేతన్,శ్రీ చైతన్య హై స్కూల్ (అడ్డగుంటపల్లి),శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (ఆర్.ఎఫ్.సి.ఎల్),కాకతీయ డిగ్రీ కాలేజ్‌లి లని వీరు సందర్శించారు.డిసెంబర్ 9 చివరి తేదీ అని గుర్తుచేస్తూ.. అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు...ఈ సందర్భంగా ఓటు నమోదు ప్రాముఖ్యత గురించి బీజేపీ నేతలు ఉపాధ్యాయులకు వివరించారు.వారు పట్టభద్రుల ఎన్నికల్లో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా వారి హక్కులు కాపాడుకోవడానికి మరియు భవిష్యత్తుకు భద్రత ఉంటుందన్నారు....ఓటు నమోదు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు ఎలా సమర్పించుకోవాలి, ఏ కాగితాలు అవసరమవుతాయి, మరియు వివరాలను ఎక్కడ సమర్పించవచ్చో ఈ సందర్భంగా తెలియజేశారు.

ఉపాధ్యాయులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.రఘునాథ్ వెరబెల్లి గారు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు ప్రతిఒక్కరి బాధ్యత అని ఈ ఎన్నికలు ఒక బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తాయి," అన్నారు. కందుల సంధ్య రాణి మాట్లాడుతూ, "ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో ముఖ్యమైనది అన్నారు. మీరు మీ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా న్యాయసంభందమైన పాలనకు బాటలు వేయవచ్చు," అని అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి బీజేపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ మడల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,బాణాల స్వామి మరియు బిజేపి సీనియర్ నాయకులు కోమల మహేష్,కడపర్తి సంజీవ్,బొడ్డుపల్లి రంజీత్‌జక్కుల ప్రవీణ్ పద్మ ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేస్తూ దాతృత్వాన్ని చాటుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగుల నరేందర్





**అన్నదాన ప్రభువే శరణమణయ్యప్ప**

**మాలధారులకు నిత్య సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నాగుల నరేందర్**

**ప్రతిరోజూ 500 నుంచి 600 మందికి భిక్ష**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 03 / అక్షరం న్యూస్ : నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగుల నరేందర్ అన్నారు.పేదలకు నిరంతరం అన్నదానం చేస్తూ దాతృత్వాన్ని చాటుతున్నారు. ప్రతి రోజు 500 నుంచి 600 మందికి అన్నదానం చేస్తూ అన్నదాన ప్రభువుగా నిలుస్తున్నారు. ఈ సందర్ధభంగా ఆయన మాట్లాడుతూ.. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి.. సన్మార్గంలో నడిచేలా చేస్తుంది. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా భావిస్తుంటారు. దీక్షలో ఉన్నవారు రోజుకోసారి మధ్యాహ్నం మాత్రమే భిక్ష(భోజనం) చేస్తారు. అందుకే మాలధారులకు భిక్ష పెట్టడానికి చాలా మంది తహతహలాడుతుంటారు. స్వాములను ఇంటికి పిలిచి భిక్ష పెడితే సాక్షాత్తూ అయ్యప్ప స్వామి ఇంటికి వచ్చి తిన్నట్లుగా భావిస్తారు అని తెలిపారు. సమాజంలో ప్రతి మనిషికి తన వంతుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ప్రతిరోజు 500 నుంచి 600 మందికి అన్నదానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని మూడేళ్ల నుంచి చేస్తున్నామని, కొంత మంది ధాతలు సైతం విరాళం ఇస్తున్నట్లు వివరించారు.

నాణ్యతలో రాజీ పడకుండా భిక్ష

నాణ్యతలో ఏ మాత్రం రాజీపడకుండా అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నాం. రోజూ 10 రకాల వెరైటీలు కచ్చితంగా ఉంటాయి. విస్తార్లు మొదలు.. తాగే నీటి వరకు ప్రతి విషయంలో స్వాముల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యతాప్రామాణాలు పాటిస్తున్నాం. రోజూ 500 మంది వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా భిక్ష ఏర్పాటు చేయగలం. అయ్యప్ప భక్తుడిగా ఇదో బాధ్యతగా తీసుకొని చేస్తున్నా.

## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన.. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: ఈనెల 5న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి

కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్%డ%కమ్యూనికేషన్, పరిశ్రమలు%డ% వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు పాల్గొని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్, మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులతో మంగళవారం చర్చించారు. దాదాపు పదివేల మంది రైతులు ప్రజలు ఈ సభలో పాల్గొననున్నట్లు, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, జర్మనీ హాంగర్ టెంట్, క్వాలిటి సౌండ్ సిస్టమ్, సరిపడ కుర్చీలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఫుడ్ పార్క్ సంబంధించిన అన్ని అంశాలు తెలియపరిచేలా స్టాల్స్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రోటోకాల్ విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

ఈ సందర్భంగా నాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్, టీజీఐఐసీ సిఈ వినోద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర, జోనల్ మేనేజర్ మహేశ్వరరావు, కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ రాజేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి

### - బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 03 / అక్షరం న్యూస్ : ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది కంటి పరీక్షలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నా పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, కార్పొరేటర్ సాగర్ గౌడ్, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిమళించిన రేవంతన్న, విజ్జన్న మిత్ర బంధం

- ఏళ్ల నాటి నిరీక్షణకు మోక్షం..
- పర్యటనకు ముందే ఉత్తర్వులు జారీ
- పెద్దపల్లి బైపాస్ రోడ్డుకు రూ 82 కోట్లు
- రూప్ నారాయణపేట వంతెన నిర్మాణానికి 80 కోట్లు
- కోర్టు భవనానికి 80 కోట్లు
- పెద్దపల్లిలో వంద పడకల ఆసుపత్రి కి 51 కోట్లు
- పెద్దపల్లి కి నా కొత్తగా నాలుగు పోలీస్ స్టేషన్లు
- పెద్దపల్లి కి సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- ప్రేమతో సాధించుకున్న ఎమ్మెల్యే



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 అక్షరం న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మధ్య ఉన్న మిత్ర బంధం పరిమళించింది. రెండు దశాబ్దాల అనుబంధం వీరి మధ్య ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విజయ రమణారావు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో మిత్రునితోని ఉన్న అనుబంధంతో పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని విజ్జన్న దృఢంగాని చేయించుకొని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

ఈనెల నాలుగో తేదీన బుధవారం మధ్యాహ్నం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి వరాలజల్లు ముందే కురిపించారు. నియోజకవర్గానికి కావలసిన సౌకర్యాలు సమస్యల గురించి ముందుగానే సీఎం దృష్టిలో పెట్టిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయన రాకకు ముందే జీవోలు జారీ చేయించుకోవడం వారి మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది.



గతంలో ఎప్పుడూ ఇచ్చిన హామీ మేరకు ముందుగానే పెద్దపల్లి జిల్లా కోర్టు భవన నిర్మాణానికి 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. అలాగే సమస్య ఆత్మకంగా ఉన్న పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి 82 కోట్ల రూపాయలు మంజూరు చేయించి మోక్షం కల్పించారు. 50 పడకలుగా ఉన్న పెద్దపల్లి జిల్లా కేంద్రం ఆస్పత్రి నీ వంద పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేస్తూ 51 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. అలాగే పెద్దపల్లి రూరల్, మహిళ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లతోపాటు ఎలిగేడు మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు ఉత్తర్వులు కూడా వచ్చాయి.

అలాగే ఓదెల మండలం రూపు నారాయణపేట సమీపంలో గల హుస్సేన్ మియా వాగుపై వంతెన నిర్మాణానికి 80 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. బస్సు డిపో ఏర్పాటుకు అన్ని పూర్తి అయినప్పటికీ ఒక జీవో జారీ మాత్రమే కావాల్సి ఉంది.

జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించారు రోడ్లకు 260 కోట్ల రూపాయలు, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ల నిర్మాణానికి 66 కోట్ల రూపాయలు, విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు, రామగుండంలో ఏర్పాటు కానున్న నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి 26 కోట్ల రూపాయలు మంజూరు కాగా పై అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, ప్రభుత్వ విప్ తో పాటు రాష్ట్ర మంత్రులు కలిసి బుధవారం శంకుస్థాపన తో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవము చేపట్టనున్నారు.

## సీఎం పర్యటనకు ముస్తాబైన పెద్దపల్లి...

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తుండడంతో అందంగా ముస్తాబ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎదురుగా విశాలమైన వెంచర్లో సీఎం సభ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పెద్దపల్లి పట్టణం తో పాటు రాజీవ్ రహదారిపై ఇరువైపులా ఫ్లెక్సీలతో అలంకరించారు. రాజీవ్ రహదారి డివైడర్లను రంగులతో అలంకరించారు. కలెక్టరేట్ భవనం విద్యుత్ దీపాలతో వెలిగిపోతుంది.

సభా ప్రాంగణం అందంగా అతికించడంతోపాటు స్టాళ్లను కూడా ఏర్పాటు చేశారు. నార్త్ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సభ కు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలువురు ఐపీఎస్ అధికారులు ఆధ్వర్యంలో ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది బందోబస్తు లో ఉన్నారు.

## ఉద్యోగార్డులకు నియామక పత్రాలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు ఉద్యోగ నియామకాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. అధికారంలోకొచ్చిన ఏడాదిలో పై 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టింది. బుధవారం పెద్దపల్లిలో జరగనున్న సీఎం సభలో గ్రూప్ 4 తో పాటు మొత్తం 9,000 మంది ప్రభుత్వ ఉద్యోగార్డులకు మరో 500 మంది సింగరేణి ఉద్యోగార్థులకు నియామక పత్రాలు అందించనున్నారు. ఇందుకోసం సభా ప్రాంగణంలో 39 నియామక పత్రాలు అందించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. అలాగే సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేశారు.

## లక్ష మందితో సభ...

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు జరిగి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో పెద్దపల్లి ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు లక్ష మందిని తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ భారీ బహిరంగ సభ విజయవంతానికి మంత్రులు ఎమ్మెల్యేలు శక్తివంతన లేకుండా కృషి చేస్తున్నారు.

సభ ఏర్పాట్లను ఇంచార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తోపాటు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు విజయరమణారావు మక్కాన్సింగ్ తోపాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం సిపి శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం సాయంత్రం నార్త్ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సభాస్థలిని పరిశీలించారు. ఇప్పటికే పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.





# గిరిజన జీవన విధానంపై శాస్త్రవేత్తల బృందం అధ్యయనం

### ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటన, పలు అంశాలు పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : జిల్లాలో అధిక శాతం ఉన్న ఆదివాసి గిరిజనుల జీవన విధానం, వారి ఆచార సంప్రదాయాల పరిశీలనకై మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం భద్రాచలం ఏజెన్సీకి చేరుకుంది. కొండకోనల్లో నివసిస్తూ, అటవీ ప్రాంతంలో దొరికే అటవీ ఫలాలు, సహజ వనరులతో సేంద్రీయ వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగించడంతోపాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ వివిధ రకాలైన బలవర్ధకమైన ఆదివాసి వంటకాలు, పాత తరం కళాకృతులను తయారుచేసి జీవనోపాధి పొందుతున్న ఆదివాసి గిరిజనుల జీవనస్థితిగతులను తెలుసుకోవడానికి ఈ బృందం పర్యటన సాగిస్తోంది.

తొలుత ఐటీసీ బిపిఎల్ లో సాగు చేస్తున్న వెదురు ప్లాంటేషన్ పరిశీలించారు.



అనంతరం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ గుంగా, రాహుల్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ సిద్ధి పెడ్నేకర్, అమృత బెల్స్ సందర్శించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు.

తదుపరి దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన చిన్న నల్లబెల్లి గ్రామపంచాయతీ లోని టైలర్ పేట సందర్శించి ఆ గ్రామంలోని ఆదివాసి గిరిజనుల యొక్క జీవనస్థితిగతుల గురించి గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన రైతు మహిళలను వెదురు చెట్ల పెంపకానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవగాహన కల్పించి వారి పంట పొలాల చుట్టూ గట్ల పైన వెదురు మొక్కలు నాటి ఎకరానికి సంవత్సర ఆదాయం లక్ష రూపాయలు వచ్చేలా చేసుకోవచ్చని అంతర్ పంటలుగా కూడా వెదురు మొక్కలు వేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చని, త్వరలో గిరిజన రైతు మహిళలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని బృందం సభ్యులు గిరిజన మహిళలకు తెలిపారు. అనంతరం బృందంలోని సీనియర్ సభ్యుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు కొత్తగూడెం జిల్లా సందర్శన ప్రాంత అభివృద్ధి మరియు జీవనోపాదుల పరంగా విలువైన అనుభూతి కలిగిందని, ఈ జిల్లా వ్యవసాయం మరియు తోట ల పంటల సాగు కోసం అపారమైన అవకాశాలు కలిగి ఉందని, జిల్లా ప్రజలు వివిధ జీవనోపాదులలో నిమగ్నమై ఉండడం చాలా సంతోషమని, ఈ ప్రాంత ప్రజల జీవన విధానం చాలా వైవిధ్యంగా ఉందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ వాతావరణం మరియు జీవవైవిధ్య పరిస్థితిలను అర్థం చేసుకున్నామని, వెదురు పంటలను స్థానిక ప్రజలకు ఉపాధి మార్గంగా పరిచయం చేయడానికి పలు గ్రామాలు సందర్శించామని,

ఈ పరిశీలన ద్వారా గిరిజన ప్రజల నుండి అనేక కీలక విషయాలు మా దృష్టికి వచ్చాయని, స్థానిక ప్రజలు వెదురు ప్రాజెక్టు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని, వెదురు సాగుతో విజయవంతం సాధించడానికి అవసరమైన సహాయాన్ని సమర్థవంతంగా అందించడం కీలక ఉద్దేశమని, ఈ జిల్లా సందర్శనలో భాగంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆతిథ్యం అభినందనీయమని, సందర్శన సమయంలో సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతం ఆనందం కలిగించిందని, వారి సహకారంతో జిల్లా అభివృద్ధి పనుల్లో ముందుకు సాగడానికి ప్రోత్సాహం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంహెచ్ఆర్సి నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఏపీఎం హేమంత్ ని, డిపిఎం రంగారావు, సీసీ నరసింహారావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ తల్లి ని పరామర్శన ఎమ్మెల్యే



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్

జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రి లో చేరడం జరిగింది, విషయం తెల్సుకున్న శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు ఆసుపత్రి చేరుకుని కుటుంబసభ్యులకు మనొధైర్యం కలుగజేసి,అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.


## సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో బి ఆర్ ఏస్ వి నాయకుల అరెస్టు...



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్

బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు మణిక్ రావు సూచనల అనుగుణంగా "బి ఆర్ ఏస్ వి గురుకుల బాట" కార్యక్రమానికి వెళ్తున బి.ఆర్.ఎస్వీ నాయకులను కోహీర్ మండలములోని దిగ్వాల్ గ్రామం లో గల సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు జూనియర్ కళాశాల వద్ద లో బి ఆర్ ఏస్ వినాయకులను అరెస్టు చేసి కొహిర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్బంగా విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ మరియు విద్యార్థి నాయకులు మట్లాడుతూ అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు అని విద్యార్ధుల సమస్యలు తెలుసుకోవడం కోసం వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు అని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్లు చరిత్ర లో లేదు అని హితవు పలికారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి మంచి పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్వీ నాయకులు జే .రవి కిరణ్ , బండి మోహన్, ఓంకార్ , శివప్పా , మధు, ప్రణీత్ రెడ్డి, సందీప్ తదితరుల పాల్గొన్నారు.

## కారు బోల్తా పడి వ్యక్తి మృతి



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్

సంగారెడ్డి రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కోహిర్ మండలంలోని కవేలి జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి డివేడర్ ను డికొని బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడక్కడ మృతి చెందినట్లు తెలిపారు. పలువురికి తిర్వ గాయ అయ్యాలని తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిజాయితీతో విధులు నిర్వహించాలి... సబ్ ఇన్స్పెక్టర్ చాల రాజశేఖర్ .



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్

సంగారెడ్డి క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీతో కానిస్టేబుళ్లు విధులు నిర్వహించి పోలీసులు శాఖకు మంచి పేరు తీసుకోరావాలని అద్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ చాల రాజశేఖర్ అన్నారు. శిక్షణ ముగించుకొని నూతనంగా వీధిలో చేరిన పోలీసులు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా 14 మంది వీధుల్లో చేరినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చాల రాజశేఖర్ తెలిపారు.

# యువత రాజకీయాలలోకి రావాలి

**సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

**యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు.**

**బొంతు రాంబాబు డివైఎఫ్ఐ మాజీ నాయకులు**

**యువతి యువకులకు రాజకీయ శిక్షణ తరగతులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : రాజకీయాలను విశ్లేషిస్తూ యువత రాజకీయాలలోకి రావాలి అని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చంద్రబాబునంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన యువజన రాజకీయ శిక్షణ శిబిరంలో ఏజే రమేష్ పాల్గొని "ప్రస్తుత రాజకీయాలు యువత పాత్ర" అనే అంశంపై రాజకీయ తరగతిని బోధించారు.యువతపై మతం మత్తు జల్లి బిజెపి ఆర్ఎస్ఎస్ తమ పబ్బం కడుపుకుంటున్నాయని ఆరోపించారు. ఈ దేశం కోసం తమ ప్రాణాలని తునప్రాయంగా విడిచిన భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ వంటి మహానయుల చరిత్రలను నేటితరం యువతకు తెలియకుండా బిజెపి విషప్రచారం చేస్తుందని అన్నారు. యువత రాజకీయాలను క్షుణ్ణంగా పరిశీలించి మంచి రాజకీయాల వైపు పయనించాలని కోరారు. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల నిర్మించడమే సిపిఎం పార్టీకి తెలిసిన రాజకీయాలని అటువంటి రాజకీయాల వైపు యువత కలిసి రావాలని తద్వారా దేశ సమగ్రతను కాపాడటంలో భాగస్వాములు కావచ్చని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఎన్నికల అప్పుడు యువతను ప్రలోభ పెట్టి రాజకీయ కూలీలుగా బూర్జువ పార్టీలు ఉపయోగించుకుంటున్న తీరుని యువత అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు యువకులకు మంచి రాజకీయాలు నేర్పి నిజమైన దేశభక్తులుగా తయారు చేసేందుకు సిపిఐఎం దేశవ్యాప్తంగా యువకు లకు రాజకీయ శిక్షణను నిర్వహిస్తుందని అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో యువజన రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉంది.

**బొంతు రాంబాబు డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు**

ఈ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి యువత లోనే ఉంది అని అటువంటి యువత మంచి రాజకీయాల వైపు పయనించాలని డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు బొంతు రాంబాబు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. బిజెపి విధానాలతోనే నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు గా మారుతున్నారని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు యువతకి ప్రలోభ పెట్టి గెలిచి గద్దెనిక్కాక వారిని విస్మరిస్తున్నాయని అన్నారు. యువతని పోరాటాల వైపు ఈ దేశ సమగ్రతను కాపాడేందుకే డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి యువజన సంఘాలు పనిచేస్తున్నాయి అన్న విషయాన్ని యువత గుర్తించాలని కోరారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద కుచ్చులు యువత పడకుండా మార్క్సిస్టు పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసరి కాకుండా ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సంస్థను కలుపుకొని సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతం నుండి కార్పొరేట్ కళాశాలల వరకు గంజాయి తరలి వెళ్తుందంటే పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని రాంబాబు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు యువత భవిష్యత్తుపై చిత్తశుద్ధితో ఆలోచించాలని హితవు పలికారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రారంభించక పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సభ్యులు ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

## గల్ఫ్ దేశం పంపిస్తా అని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )%ష్ట్ర % రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొంతమంది వ్యక్తులకు బహరాన్ దేశం పంపిస్తానని వ్యక్తిని అరెస్టు చేసి తరలించినట్టు ఎస్సై గణేష్ తెలిపారు వివరాల్లోకి వెళితే వేములవాడ మండలం నేమిలి గుండ్లపల్లి గ్రామానికి చెందిన వేములవాడ పట్టణంతోపాటు పోతుగల్ గ్రామంలో లోను లు ఇప్పిస్తానని. బహరాన్ దేశం పంపిస్తానని.బ్యాంకు లలో రుణాలు ఇప్పిస్తానని అధిక మొత్తంలో డబ్బు వసూలు చేసి మోసం చేశాడని ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు. పోతుగల్ ముస్తాబాద్ కు చెందిన బాధితుల ఫిర్యాదు మేరకు చంద్రగిరి రాహుల్ ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్, కు తరలించినట్లు తెలిపారు వీసాలు, పెట్టుబడులు, అధిక రాబడుల పేరుతో మోసం చేసే వ్యక్తుల బారిన పడవద్దని ఎస్ ఐ గణేష్ ప్రజలను కోరారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్ల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : చిన్నపిల్లల ఆశ్రమాలకు ప్రతి ఒక్కరు విధిగా సహాయ సహకారాలుఅందించాలని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు కోరారు. మంగళవారం పట్టణంలోని కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్ లో లెన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామలింగేశ్వర మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పరికరాలను అందించమని అదేవిధంగా కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్లో శీతాకాలం నేపథ్యంలో చిన్నారులు చలితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ కారుణ్య చైల్డ్ కేర్ వంటి బాలల ఆశ్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమానికి కావాల్సిన సహాయ సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమాశంకర్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు నరసింహ చారి తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా రాణించాలి...



మండల విద్యాధికారి దామోదర్ ప్రసాద్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఎం ఆర్ సి తల్లాడు నందు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి యొక్క లక్ష్యసాధనకు చదువు ఎంతగానో తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు గలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో బాగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అనేక రకాల ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుందని, ఉచిత విద్య, వైద్యం, పెన్షన్, పనిముట్లు మరియు ఉపకరణాలను ఉచితంగా అందజేస్తూ ఉందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని, సాధారణ పౌరులతో సమానంగా దివ్యాంగులు కూడా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్ ఎస్. సిఆర్ పి ఎస్.. దివ్యాంగులు పిల్లలు , తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వసుధ సేవలు శ్లాఘనీయం ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతతో రూ. పదివేల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూష లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అత్యధికంగా నిరుపేద వర్గాలే నివసిస్తున్నాయని వారికి ఆపద సమయంలో మేమున్నామంటూ వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేయడం ముదావహం అన్నారు. విపత్కర సమయంతో పాటు విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మర్చిపోలేమన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు తన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని, వసుధ ఫౌండేషన్ చూపిన బాటలో తాను నడుస్తానని పేర్కొన్నారు. డయాలసిస్ తో బాధపడుతున్న ముగ్గురు రోగులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు . ఇందుకు సానుకూలంగా స్పందించిన వెంకటరామరాజు డయాలసిస్ రోగులకు ఆర్థిక సాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు కు సూచించారు. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మల్లెల మడుగు చెందిన దాసరి బాబు, దుమ్ముగూడెంకు చెందిన మిడియం వెంకటేశ్వర్లు, పాల్వంచ దంతల బోరు కిచెందిన పాయం రాములమ్మకు రూ. పదివేల చొప్పున వసుధ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ, ఎస్ కే ఏ షరీఫ్ పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయం నందు భద్రాచలం 11వ మహాసభ విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గారు మహాసభకు హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరడం జరిగింది. సంవత్సర కాలంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని, గురుకులాలలో అమలవుతున్న అహేతుకమైన పాఠశాల సమయాలను సవరించాలని, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు మినిమం టైం స్కేల్ తో జీతాలు చెల్లించాలని, గిరిజన సినిమా పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, 8వ తారీఖున కొత్తగూడెం కేంద్రంలో జరుగుతున్న జిల్లా మహాసభలకు మండలము నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం లో టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉన్న గౌరవ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ని మరొక మారు గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తోటమల్ల .రమ, జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్, సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శైలజ, చర్ల ప్రధాన కార్యదర్శి ఉయిక బాలకృష్ణ, బూర్గంపాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సత్యనారాయణ, టి రమేష్ మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం నూతన కమిటీ ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 03/ అక్షరం న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన మండల మహాసభ లో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సోడే విజయకుమార్, సహాధ్యక్షులుగా ఎం రమేష్ చంద్, టి సునీత కోశాధికారిగా ఎస్ ఆశాలత, మండల కార్యదర్శిగా కొనకంచి శ్రీనివాస్, కె పుష్పలత,బి పూర్ణ, పి ఎస్ వి ప్రసాద్, ఆర్ భాష్య, కే సైదులు , మహిళా కార్యదర్శిగా టీ పూజిత, క్రీడా కన్వీనర్ సుజాత, అకాడమిక్ కన్వీనర్ గా కే యం కరుణ కుమార్, సాంస్కృతిక కన్వీనర్ గా పి భారతి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## పరివర్తన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



వికలాంగులకు పండ్లు, బ్రెడ్ , కేక్ కటింగ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయం నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమ నాయకులు, సేవాసమితి గౌరవ సలహాదారులు డాక్టర్ భాను ప్రసాద్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బుసిపాక జయమ్మ, సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, అప్పన్న దాసుబాబు, శ్రీనివాస్ వాల్మీకి లు మాట్లాడుతూ... ప్రపంచంలో ఉన్న వికలాంగుల ఐక్యత హక్కుల కోసం ప్రపంచ వికలాంగుల దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. వికలాంగుల హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పలాల కోసం, పెన్షన్ ల సాధన కోసం పోరాటం చేయాలని, అన్నారు. వికలాంగులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు నేరుగా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వికలాంగులకు రావలసిన సంక్షేమ పథకాలు, పెన్షన్ లు నేరుగా వికలాంగులకు అందిస్తే వాళ్ళ కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ప్రతి ఒక్క వికలాంగుడు ఆత్మగౌరవంతో జీవించాలని, వారి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి మారం ఈశ్వర్ రెడ్డి, ఆళ్ల సత్యనారాయణ, అర్జున్, జాన్ కుమార్, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఉపాధ్యక్షురాలు కుమారి, కార్యదర్శి నాగమణి, ఎంఎస్పి ఎమ్మార్పీ స్ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ పీహెచ్ పీస్ నాయకులు లక్ష్మణ్, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ బూర్గంపాడు మండల సీనియర్ నాయకులు నడిపింటినరసింహారావుమాదిగ మండల అధ్యక్షులు తెల్లూరి సాంబశివరావుమాదిగ, జ్యోతి వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.

లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. సమాచారానికి రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 9154388989/040-23251555, వాట్సాప్ నెంబర్ 9440446106, ఇ-మెయిల్ %సస్త్రఋషెఎవ్వశ్రీఖఅస్త్రుఅు .ప్త్రశీజ.ఱఅ%, ఖమ్మం రేంజ్ 9154388981/ 0874-2228663, ఇ-మెయిల్ %సంజూఋషెఎబిసిఎఎవ్వశ్రీఖఅస్త్రుఅు.ప్త్రశీజ.ఱఅ% ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండను తలపిస్తున్న తల్లాడ రింగ్ రోడ్డు...





**వాహనదారులు పాదచారకులు ఇక్కట్లు...**

**వర్షపు నీటిని పంపించే నాధుడే లేడు...**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

పెంగల్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం వర్షం కురిసింది..చినుకు పడితే తల్లాడ రింగురోడ్డువర్షపు నీరు డ్రైనేజీలో నుండి రోడ్డుపై పారుతున్నప్పటికీ తల్లాడ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.. నిత్యం వేలాదిగా వాహనాలు వస్తుంటంతో పాటు స్థానికులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. తల్లాడ మండలానికి ప్రధాన కేంద్రంగా ఉన్న రింగ్ రోడ్డు లోనే ఈ దుస్థితి నెలకొంది. ఆ రోడ్డుపై మంత్రులు జిల్లా అధికారులు వస్తున్నప్పటికీ మండల అధికారుల్లో మాత్రం చలనం శూన్యం.. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి, ఆగిన నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఎవరైనా పర్యావరణానికి హాని కలిగించేలా చెట్లు నరికితే ఫైన్ వేయాల్సిన వారే....





చెట్లు నరికి పర్యావరణానికి
హాని కలిగిస్తే ఎలా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు..
సంబంధిత జిల్లా అధికారులు, స్పందించి,
క్లీన్ తల్లాడ పర్యావరణ పరిరక్షణకు తగిన
చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ
ప్రజలు కోరుతున్నారు...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో ఎవరైనా పర్యావరణానికి హాని కలిగించేలా చెట్లు నరికితే ఫైన్ వేయాల్సిన వారే చెట్లు నరికి పర్యావరణానికి హాని కలిగిస్తే ఎలా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, తాసిల్దార్ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయాలకు వచ్చేవారు సేద తీరడానికి గతంలో మొక్కలు నాటారు సదరు మొక్కలు చెట్లు అయ్యాయి గ్రామపంచాయతీ అధికారి చెట్లను నరికించిన సంఘటన తల్లాడ లో చోటు చేసుకుంది, తల్లాడ గ్రామపంచాయతీ ఆవరణలో ఇటీవల ఈ సంఘటన చోటుచేసుకుంది కోలో కార్పస్ మొక్కలు నర్సరీలు ప్రకృతి వానములలో ఏపుగా పెరిగాయి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి అయినా వాటిని తొలగించకుండా కార్బన్డయాక్సైడ్ సేకరించి ఆక్సిజన్ విడుదల చేసే చెట్లను నరికించడం వివాదస్పదంగా మారింది రాష్ట్రప్రభుత్వం కోట్లాది రూపాయలు వచ్చింది నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తుండే అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించడం కోసం మెరుపు,

డంపింగ్ యార్డ్ ఉన్న చెత్తను చెరువుల్లో వేయడం రోడ్ల పక్కనే దగ్ధం చేయడం, గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, పంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో వేయాల్సి ఉండగా నిర్లక్ష్యంతో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఎక్కడ చెత్త అక్కడే అన్న చందంగా పంచాయతీ కార్మికులు చెరువుల్లో డప్పు చేస్తున్నారు. పురవీధుల్లో చెత్తను దగ్ధం చేస్తున్నారు.

చెత్తను సక్రమంగా సేకరించడం లేదు ట్రాక్టర్ వచ్చే సమయం సమాచారం ఇవ్వడం లేదని గృహిణులు ఆరంభిస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు, స్పందించి క్లీన్ తల్లాడ పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రజలు చేస్తున్నారు.

# పశు వైద్య శిబిరానికి భారీ స్పందన





కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్ 3 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశువైద్యశివరానికి భారీ స్పందన లభించింది. జగిత్యాల జిల్లా కోరుట్లలోని పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూక , పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, వెటర్నరీ కళాశాల కోరుట్ల మరియు పశువైద్యం మరియు పశుసంవర్ధక శాఖ, కరీంనగర్ జిల్లా వారి సహకారంతో, జాతీయ సేవా పథకంలో భాగంగా ఇందుర్తి గ్రామం కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 80 పశువులకు గర్భ పరీక్షలు, గర్భాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు, 30 సమాన్య రోగాలకు చికిత్సలు, 5 శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఈ శిబిరంలో రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమం, పాడర్ స్లిప్స్ మరియు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో రైతులకు మినరల్ మిక్చర్, దాన, క్యాల్షియం సప్లిమెంట్స్, లివర్ టానిక్స్, వాటి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాలేజ్ ఆఫ్ వెటర్నర్ సైన్స్ కోరుట్ల అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ సకారం, డాక్టర్ శ్రీనివాస్, 28 మంది కాలేజీ విద్యార్థులు, ఇందుర్తి పశువైద్యాధికారి డాక్టర్ సాంబారావు, చిగురుమామిడి మండల పశు వైద్యాధికారి డాక్టర్ విజయ్ భార్గవ, పాలకేంద్రం అధ్యక్షులు చింతపూల సాయన్న ,ఏఎంసి డైరెక్టర్ బొడిగె పరుశరాములు మరియు పశు వైద్య సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్, గోపాలమిత్రలు , రామ్ రెడ్డి, సంపత్ ,కుమార స్వామి , తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా, ఇద్దరిపై కేసు నమోదు

కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్ 03(అక్షరం న్యూస్)


చిగురుమామిడి సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, తమ సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం రామంచ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు వద్ద పర్యవేక్షణ చేపట్టారు. ఈ దర్యాప్తులో ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన 90 ట్రాక్టర్లను పరిశీలించారు. వీటిలో గవర్నమెంట్ అలాట్మెంట్ డాక్యుమెంట్లు లేని రెండు ట్రాక్టర్లను గుర్తించారు.ఆ ట్రాక్టర్లలో ఒకటి ఏపీ27 ఏ బి7419,రెండవది ఏపీ15 ఏ.టి6796 గా గుర్తించబడినవి. ఈ ట్రాక్టర్లను పోలీసులు స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ ఓనర్లుగా ఉన్న కుమారస్వామి,నరేష్ పై కేసు నమోదు చేశారు.ఇసుక అక్రమ రవాణా పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్: కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 3/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమి టీ డైరెక్టర్ గంగారెడ్డి సతీమణి పోచమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోనిఆసుపత్రిలో చికిత్సఅనంతరం స్వగ్రామానికి చేరుకున్నారువిషయం తెలుసుకున్న మాజీ మున్సిప ల్ చైర్మన్ కుడుములసత్యనారాయణ మంగళవారంఅన్నసాగర్ గ్రామానికివెళ్ళి గంగా రెడ్డి గారి భార్య పోచమ్మను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అం దజేశారుఆయనతో పాటుఎల్లారెడ్డి మండ ల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్ మాజీ ఎం పీటీసీ గురుప్రతాప్ అశోక్ రెడ్డి రాజిరెడ్డి కాశీరామ్ గ్రామ యూత్ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షుడు భీమయ్య మల్లయ్య వెంకటరమణ అహ్మద్ సాయగౌడ్ బాలయ్య రా జశేఖర్ సంజీవులు మహేందర్ లక్ష్మీనారా యణ బ్రహ్మం తదితరులున్నారు

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి - ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 03 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలను అధికారులు పరిష్కరించాలని, ఈ డ్రైనేజీ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డులో దర్గా సమీపంలోని జై దేవ్ హాస్పిటల్ వీధిలో డ్రైనేజీ నీరు నిలిచిపోతుందన్నారు. నిత్యం ఈ డ్రైనేజీ కారణంగా స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారని వివరించారు. బాబుల్ రెడ్డి నగర్‌లో పరిస్థితి మరింత దిగజారిందని, నర్సబాయ్ కుంట ప్రాంతంలో డ్రైనేజీ నీరు నిలిచి, పాఠశాలల వద్ద మ్యాన్‌హోల్‌లకు కప్పులు లేకపోవడం చిన్నారులకు ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు దోమల కారణంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. జలమండలి, మున్సిపల్ సిబ్బంది ఈ పని తమ పరిధిలోకి రాదంటూ పరస్పరం ఒకరిపై ఒకరు చెబుతున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కరించాలని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి, మ్యాన్‌హోల్‌లకు కప్పులు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారన్నారు.

## రాష్ట్ర నాయకుడికి పద్మశాలి జిల్లా సంఘం సన్మానం



కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్03( అక్షరం న్యూస్)

తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తపెల్లిలోని వారి నివాసంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం మంగళవారంనిర్వహించారు. 40 రోజులపాటు అమెరికాలో పర్యటించి రావడం సంతోషంగా ఉందని జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. రాష్ట్ర వ్యవహారాల కమిటీ చైర్మన్గా రాబోయే స్థానిక ఎన్నికల్లో జిల్లాలో పద్మశాలి కులస్తులు రాజకీయంగా చైతన్యవంతం, బలోపేతం దిశగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం విదేశీ పర్యటనలు ముగించుకొని వచ్చిన వాసాల రమేష్ కు జిల్లా పద్మశాలి సంఘం, పట్టణ, యువజన సంఘాలు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణ హరి, కోశాధికారి అల్సభద్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వొ డ్నాల రవీందర్, ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్,పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు స్వర్గం నర్సయ్య, గడ్డం వెంకటేశం, దికొండ లక్ష్మీనారాయణ, చిలక నరసప్ప, వేముల చంద్రశేఖర్, జిల్లా నాయకులు వంగర రవీందర్, మెతుకు భాస్కర్, గోపి కృష్ణ తదితరులున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609